సాక్షి
కృష్ణాజిల్లా
ఆదివారం । 22 । అక్టోబర్ । 2023



స్వామి సేవలో కృష్ణా జేసీ

మోపిదేవి: వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ శనివారం దర్శించుకున్నారు. నాగపుట్టలో పాలుపోశారు.



టీటీడీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం

విజయవాడ కల్చరల్: టీటీడీ ఆధ్వర్యంలో పున్నమ్మతోటలోని కళ్యాణ మండపంలో శనివారం భక్తులకు శ్రీవారి అన్న ప్రసాదం అందించారు. దాతలు తంగిరాల ఇషారెడ్డి, అక్షయరెడ్డి, కృష్ణారెడ్డి, భవాని పాల్గొన్నారు.



దుర్గమ్మ సేవలో విజిలెన్స్ కమిషనర్

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజిలెన్స్ కమిషనర్ జె.సత్యనారాయణ లలితాత్రిపుర సుందరీదేవి అలంకారంలో దుర్గమ్మను దర్శించుకున్నారు.



విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో శనివారం పోలీసు అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, హోం మంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, రక్షణనిధి తదితరులు హాజరయ్యారు.
- సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

వాత్సల్య రూపిణీ.. కరుణాకరీ..

శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ శనివారం లలితా త్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వాత్సల్య రూపిణి అయిన లలితాత్రిపుర సుందరీదేవిని వేలాది మంది భక్తులు దర్శించుకొని తరించారు. భక్తుల సౌకర్యాలను దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణతో పాటు ఆయా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.



దేవస్థానం ప్రాంగణంలో అమ్మవారి నగరోత్సవంలో భక్తులు, (ఇన్‌సెట్) అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకులు

- లలితా త్రిపుర సుందరిదేవిగా దుర్గమ్మ
- 7వ రోజు కొనసాగిన భక్తుల రద్దీ
- కాణిపాకం, కాళహస్తి ఆలయాల నుంచి అమ్మవారికి పట్టువస్త్రాలు
- ఇంద్రకీలాద్రికి వీఐపీల తాకిడి

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దసరా మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంతో పాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఒడిస్సా తదితర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. లలితా త్రిపుర సుందరీదేవిగా శనివారం దర్శనమిచ్చిన దుర్గమ్మను సుమారు 80 వేల మంది భక్తులు దర్శించుకున్నారని దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. సామాన్య భక్తులకు తోడు వీఐపీలు, వీవీఐపీలు అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ప్రారంభమైన దర్శనాలు రాత్రి 11 గంటల వరకు కొనసాగాయి. సర్వ దర్శనం క్యూలైన్లతో పాటు రూ.100, రూ. 300, రూ.500 టికెట్ క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. సర్వ దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది.

ఉత్సవాలు మన ఇంటి పండుగ....

సామాన్య భక్తులు సైతం అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, దసరా ఉత్సవాలు మన ఇంటి పండుగ అని దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. దసరా ఉత్సవాల నేపథ్యంలో చేసిన ఏర్పాట్లను మంత్రి శనివారం పరిశీలించారు. క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులతో మాట్లాడి ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. రూ. 500 క్యూలైన్‌లో భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తుందని, వీఐపీల దర్శనాలను నియంత్రించాలని భక్తులు మంత్రిని కోరారు. ఏర్పాట్లపై భక్తుల నుంచి ప్రసంశలు వస్తున్నాయని, వచ్చే మూడు రోజులూ ఇదే విధంగా అధికారులు అమ్మవారి దర్శనం కలిగేలా చూడాలని సీపీ టీకే రాణాను కోరారు. దేవదాయ, ధర్మదాయ శాఖ, పోలీసు, నగర పాలక సంస్థ అధికారులు నిబద్ధతతో పని చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తొలి ఆరు రోజులు సుమారు 5.50 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని చెప్పారు. భక్తుల రద్దీని సీసీ టీవీల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. కొందరు కిందిస్థాయి పోలీసులు నిబంధనలు అతిక్రమించినట్లు గుర్తించామని, వారిని మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దసరా రోజైన సోమవారం దాదాపు రెండు లక్షలకు పైగా అమ్మవారిని దర్శించుకుంటారని అంచనా వేస్తున్నామని వెల్లడించారు. మంత్రితో పాటు చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం, కాళహస్తి దేవస్థానాల నుంచి పట్టువస్త్రాలు...

దసరా ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, శ్రీ కాళహస్తి దేవస్థానం నుంచి పట్టువస్త్రాలు సమర్పించారు. కాణిపాకం దేవస్థానం ఈవో ఎ. వెంకటేష్, చైర్మన్ ఎ. మోహన్‌రెడ్డి, ఆలయ పాలక మండలి సభ్యులు, అధికారులు పట్టువస్త్రాలను తీసుకొని ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. శ్రీ కాళహస్తి దేవస్థాన చైర్మన్ శ్రీనివాసులు, ఈవో సాగరబాబు అమ్మవారికి పట్టువస్త్రాలను అందించేందుకు విచ్చేశారు. ఆయా దేవస్థాన అధికారులను దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో కేఎస్ రామారావు, ఆలయ అర్చకులు, వేద పండితులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద చైర్మన్, ఈవోలు, దుర్గగుడి ఈవో రాంబాబు మాట్లాడారు. దసరా ఉత్సవాలు ఎటువంటి విఘ్నాలు లేకుండా కొనసాగాలని స్వామి వారిని ప్రార్థించి అమ్మవారికి సారెను సమర్పించామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని దేవాలయాలు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు.

భవానీలకు అవసరమైన ఏర్పాట్లు

దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ ప్రాంగణంలో భవానీలకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. మహా మండపం దిగువన ఇరుముడులను సమర్పించేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లను తనిఖీ చేశారు. భవానీలు ఇరుముడులను సమర్పించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆలయ అధికారులకు సూచించారు. ఆదివారం నుంచి భవానీల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో వారికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. అనంతరం మహా మండపం సమీపంలో అన్న ప్రసాద వితరణ, లడ్డూ ప్రసాద పోటును పరిశీలించారు. లక్ష్మీ నారాయణ కళ్యాణ మండపం సమీపంలో ఆలయ సిబ్బందికి ఏర్పాటుచేసిన భోజనశాలలను సందర్శించారు.

లలితాత్రిపుర సుందరీదేవి సేవలో పలువురు ప్రముఖులు...

దసరా ఉత్సవాల్లో లలితాత్రిపుర సుందరీదేవిగా దుర్గమ్మను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబసభ్యులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, దేవదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. అలానే సినీ నటి, పూనమ్‌కౌర్ లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు.

వైభవంగా..... నగరోత్సవం

దసరా ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల నగరోత్సవ సేవ అంగరంగ వైభవంగా జరిగింది. మల్లేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలోని యాగశాల వద్ద ఆది దంపతుల ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, కేరళ వాయిద్యాలు, భక్తజనుల కోలాట నృత్యాల మధ్య ఊరేగింపు ముందుకు సాగింది. ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లు ఉత్సవాల వేళ భక్త జనుల మధ్యకు విచ్చేయడంతో భక్తులందరూ ఆది దంపతులతో అడుగులో అడుగు కలిపారు. మహా మండపం, కనకదుర్గనగర్, రథం సెంటర్, వినాయకుడి గుడి మీదగా సాగిన నగరోత్సవం ఘాట్‌రోడ్డు మీదగా ఆలయానికి చేరింది. ఆది దంపతులకు రాజగోపురం వద్ద ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు.





అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో, చైర్మన్



మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఈవో



వీరభద్రస్వామి నృత్యం

దుర్గగుడిపై నేడు....

- తెల్లవారుజామున నాలుగు గంటలకు అమ్మవారి దర్శనం
- ఉదయం 5 గంటలకు ప్రత్యేక ఖడ్గమాలార్చన
- ఉదయం 7, 10 గంటలకు ప్రత్యేక కుంకుమార్చన
- ఉదయం 8 గంటలకు ప్రత్యేక శ్రీచక్రనవార్చన
- ఉదయం 8 గంటలకు ప్రత్యేక చండీ హోమం
- సాయంత్రం 5 గంటలకు వేద విద్వత్ సభ
- సాయంత్రం 6 గంటలకు ఆది దంపతుల నగరోత్సవ సేవ
- సాయంత్రం 6-30 గంటల నుంచి 7-30 గంటల వరకు అమ్మవారికి మహా నివేదన, పంచహారతుల సేవ, వేదస్వస్తి
- రాత్రి 11 గంటల వరకు అమ్మవారి దర్శనం

నేటి అలంకారం దుర్గాదేవి..



దసరా ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ ఆదివారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. లోక కంటకుడైన దుర్గమాసురుడు అనే రాక్షసుడిని సంహరించి దుర్గతులను పోగొట్టి దుర్గాదేవిగా ఇంద్రకీలాద్రిపై స్వయంగా అమ్మవారు ఆవిర్భవించింది. 'దుర్గే దుర్గతినాశిని' అనే వాక్యం భక్తులకు శుభాలను కలుగజేస్తుంది. శరన్నవరాత్రుల్లో దుర్గాదేవిని అర్చించడటం వల్ల దుర్గతులను పోగొట్టి సద్గతులను ప్రసాదిస్తుంది. దివ్యరూపిణి అయిన దుర్గమ్మ వారి దర్శనం సకల శ్రేయోదాయకం.

న్యూస్‌రీల్

కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు



పామర్రు: కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వెలుగులు నింపిందని మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయిస్ (మేడ్) రాష్ట్ర అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్ అన్నారు. గ్రామంలో మేడ్ కృష్ణా జిల్లా సమావేశం శనివారం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని దళిత ఉద్యోగుల సంక్షేమం, ఐక్యత కోసం నిరంతరం మేడ్ పని చేస్తున్నట్లు తెలిపారు. కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా దొప్పలపూడి ధనరాజ్, ప్రధాన కార్యదర్శిగా చాట్ల అజయ్‌కుమార్‌లను నియమించామని తెలిపారు. మచిలీపట్నం సీటీలో మురికిపూడి మధుసూదన్, చీలి కిరణ్, మచిలీపట్నంలో చౌకినాల విజయ్‌కుమార్, కొక్కిలిగడ్డ నాగబాబు, గుడివాడకు ఉప్పలపాటి ఆశీర్వాదం, కొల్లూరి కోటి నాగేశ్వరరావు, పెనమలూరుకు గాలంకి జయరాజు, కొడాలి ప్రసాద్, అవనిగడ్డకు కొడాలి ఏడుకొండలు, రాచూరి ప్రవీణ్, గన్నవరానికి మద్దాల రంగారావు, కాటూరి సతీష్, పామర్రు నియోజకవర్గ అధ్యక్షులుగా చాట్ల రామారావు, ప్రధాన కార్యదర్శిగా అనపర్తి కిషోర్‌లను ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్ సభ్యులు మేదర రమేష్‌బాబు, డి.ధనరాజ్, గాలంకి జయరాజు, చాట్లరామారావు, కొత్తపల్లి నాగేంద్రర్‌రావు,ఎం రాజయ్య పాల్గొన్నారు.

సకలేశ్వర స్వామికి వెండి హస్తములు సమర్పణ



మోపిదేవి: సకలేశ్వరస్వామికి మచిలీపట్నంకు చెందిన భక్తులు కొలుకల భవానీశంకర్, నాగసాయి అజనా మౌనిక దంపతులు వెండితో తయారు చేసిన నాలుగు హస్తములు సమర్పించారు. స్వామివారిని శనివారం దర్శించుకున్న అనంతరం ఈవో సుధాకరరావుకు వెండి వస్తువులు అందచేశారు. ఆలయ మర్యాదలతో దాతను సత్కరించారు.

కృష్ణా జిల్లా డీటీవో సీతాపతిరావు బదిలీ

కోనేరుసెంటర్: కృష్ణా జిల్లా రవాణా శాఖ అధికారి (డిటిఓ) సీతాపతిరావు బదిలీ అయ్యారు. ఈ మేరకు శనివారం ఆయన ఉత్తర్వులు అందుకున్నారు. జిల్లాలో పనిచేస్తున్న ఆయన్ని స్టేట్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ (ఎస్‌టిఏ)కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అలాగే జిల్లా ఇన్‌చార్జ్‌గా ఎన్‌టీఆర్ జిల్లా రవాణశాఖ కమిషనర్‌గా పనిచేస్తున్న పురేంద్రను నియమించారు.

అమరుల త్యాగాలు అజరామరం

జిల్లా ఎస్పీ జాషువా



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ జాషువా

కోనేరుసెంటర్: విధి నిర్వహణలో అశువులుబాసిన అమరవీరుల త్యాగాలు అజరామరమని జిల్లా ఎస్పీ పి.జాషువా తెలిపారు. జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్పీ అమరవీరుల స్మారకస్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ జాషువా మాట్లాడుతూ పోలీసుశాఖకు అక్టోబరు 21 అత్యంత ముఖ్యమైన రోజుగా పోలీసులు గుర్తుంచుకోవాలన్నారు. అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరువకూడదని చెప్పారు. విధి నిర్వహణలో ఈ ఏడాది 11 మంది సిబ్బంది అశువులు బాసినట్లు తెలిపారు. సిబ్బంది కుటుంబాలకు ఎస్పీ జ్ఞాపికలను అందజేశారు. మరో అతిథి నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ మాట్లాడారు. పరేడ్‌గ్రౌండ్ నుంచి జిల్లా కోర్టు సెంటర్ వరకు పోలీసులు ర్యాలీ నిర్వహించారు.

క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభం

లబ్బీపేట: మధ్య తరగతి ప్రజల అవసరాలకు అనుగుణంగా ఏపీ సీఆర్డీఏ పరిధిలోని జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లో ఎంఐజీ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని మునిసిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోలో ఏర్పాటు చేసిన ఏపీసీఆర్డీఏ స్టాల్‌ను మంత్రి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం అన్ని అనుమతులతో ఈ ప్లాట్లను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఏపీ సీఆర్డీఏ పరిధిలోని మంగళగిరి, నూజివీడులోని టౌన్‌షిప్‌ల్లో ప్లాట్స్ ఉన్నాయని, వాటికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్టు సీఆర్డీఏ అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 20 శాతం రాయితీ అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఆర్డీఏ జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

కారు ఢీకొని వృద్ధుడు మృతి

మైలవరం: కారు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన ఘటన మైలవరం మండలం పుల్లూరు సెంటర్ సమీపంలో శనివారం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం కాస్వారానికి చెందిన ఆర్.నాగేశ్వరరావు(70) పుల్లూరు సమీపంలోని దాసుళ్లపాలెం రోడ్డు వద్ద నడుచుకుంటూ వెళుతుండగా విజయవాడ నుంచి తిరువూరు వైపు వెళుతున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ హరిప్రసాద్ కారును పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
















రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం

కంచికచర్ల: కారుకు కుక్క అడ్డు రావటంతో జరిగిన ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం తెల్లవారు జామున కీసర సమీపంలో జరిగింది. ఎస్ఐ పీవీఎస్ సుబ్రహ్మణ్యం కథనం మేరకు విజయవాడ లబ్బీపేటకు చెందిన తాడిపర్తి వెంకట్రావు(74) మెడికల్ డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేస్తుంటాడు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో తన కుమారుడి వద్దకు వెళ్లారు. అక్కడ బీటెక్ చదువుతున్న మనుమరాలు హరిణికి దసరా సెలవులు ఇవ్వటంతో మనుమరాలిని, ఆమెతో పాటు తన స్నేహితుడు గుప్తాను కారులో ఎక్కించుకుని విజయవాడకు తిరుగు ప్రయాణమయ్యారు. మండలంలోని కీసర అగ్రిగోల్డ్ సమీపంలోకి రాగానే నేషనల్ హైవేపై ఓ కుక్క కారుకు అడ్డు రావటంతో డ్రైవర్ దానిని తప్పించబోయి డివైడర్‌ను ఢీకొట్టి అనంతరం రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ పోల్‌ను ఢీకొట్టాడు. దీంతో కారులో ప్రయాణిస్తున్న వెంకట్రావు అక్కడికక్కడే మృతిచెందాడు. గుప్తాకు, హరిణికి తీవ్ర గాయాలయ్యాయి. కారు డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు కాలేదు. నేషనల్ హైవే అంబులెన్స్ వాహన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను వైద్య చికిత్స కోసం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ విద్య, వైద్యం

డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ



నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ తదితరులు

పెనమలూరు: జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ విద్య, వైద్యం అందుబాటులోకి వచ్చిందని డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ అన్నారు. కానూరులో శనివారం కవిత స్కూల్ ఆఫ్ నర్సింగ్ లైటింగ్ అండ్ క్యాంపింగ్ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం నర్సింగ్‌లో ప్రతిభ చూపి ఉత్తీర్ణులైన విద్యార్థినులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కె.సుశీల, ఏపీ నర్సింగ్ డెప్యూటీ డైరెక్టర్ బి.వల్లి, నర్సింగ్ సూపరింటెండెంట్ జి.అంకమ్మ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నిర్మలాబాయ్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ కె.గంగ, హెడ్‌నర్సు రాణి, విద్యార్థినులు పాల్గొన్నారు.







సాక్షి సండే క్లాసిఫైడ్స్



AUTO MOBILE

VEHICLES FOR SALE

■ టాటా 2518, 2020/2021 మోడల్ ఏసి కంటెయినర్ లారీలు అమ్మబడును. సంప్రదించండి. ఫోన్: 93921 21613 / 93462 22352

EDUCATION

■ శ్రీనివాస టెక్నికల్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

ADMISSIONS

■ Spot Admi: B.Com Comp app, History, Econ Spec Eng, PLNM, Degree College, Opp: ANU Free: MS.Office 1st yr, Web Tech 2nd, Digitalization 3rd yr. ✆ 9642656449

■ Spot Admi: B.Sc Com - Sci or Electronics, BBA, PLNM Degree College, Opp: ANU Free: Python/ MS.Office 1st yr, Web Tech 2nd, JAVA 3rd yr. ✆ 9642656449

HOME TUITIONS

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749

SPOKEN HINDI & ENGLISH

■ Learn Online / Offline Spoken Hindi / English & French within 30 Days. 100% Guarantee for all ages. Free Demo. Cont : ✆ 98495 42456

REAL ESTATE

■ శ్రీ గురుదత్త రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ: ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అపార్ట్‌మెంట్స్ అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్ర॥ Opp: నారాయణ కాలేజ్, భవానీపురం, VJA-12. ✆ 99519 75441

■ గుంటూరు జిల్లా గోరంట్ల, పెద్దకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో అ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388

FLAT FOR SALE

■ పద్మజ రెసిడెన్సీ బుద్ధవరం రోడ్డు, వాసవి కళ్యాణ మండపం ఎదురుగా, గన్నవరం 2 BHK (1150 S.ft) ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. గృహప్రవేశమునకు సిద్ధంగా వున్నవి ✆ 98666 27277

■ VJA, మధురానగర్, BRTS రోడ్ దగ్గరలో లగ్జరీ 3 BHK ఫ్లాట్స్ అన్ని సకల సౌకర్యాలతో వెంటనే గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర :✆ 90305 06249

■ LIC కాలనీ, నెల్సన్ మండేలా పార్క్ ఎదురురోడ్‌లో సూపర్ లగ్జరీ 4 BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో విలాసవంతమైనవి అమ్మకానికి కలవు. సంప్ర : ✆ 90305 06249

■ అయోధ్యనగర్ మెయిన్‌రోడ్డు, శివ కామేశ్వరి గుడి దగ్గర, సూర్యబాల అపార్ట్‌మెంట్ నందు 2 B/R ఫ్లాట్ గ్రౌండ్‌ఫ్లోర్, ఈస్ట్‌ఫేస్ గలవి అమ్మకము. Ph: 99591 65549, 85002 78281

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (టోటల్ ప్లింత్ ఏరియా 1431 చ.అ.) 4th ఫ్లోర్, 2 ఫ్లాట్స్ E/F, W/F అమ్మకం. ✆ 98492 42413

■ విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేట రైల్వే ఎంప్లాయీస్ కాలనీలోని రమ్య రెసిడెన్సీ నందు 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు ✆ 92464 72213, 94404 42526

■ కానూరు, మహదేవపురం కాలనీ వద్ద ఫుల్లీ ఫర్నిష్డ్ 2 B/R ఫ్లాట్స్, కార్ పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలవు ✆ 81211 51014

■ విజయవాడ సిటీలో 3 BHK ఫ్లాట్ కొత్త కన్‌స్ట్రక్షన్ రేటు తగ్గించి ఇవ్వబడును. కస్టమర్లు మాత్రమే కాల్ చేయండి. ✆ 93470 98897

■ Kanuru Varalakshmipuram, Road No-2, E/F, 3 BHK (2070 S.Ft.) Floor/ 1 Flat, 5th Floor, Venkata Sai's Ambient Home, Direct buyers: ✆ 99488 74366

■ పోరంకి ప్రభునగర్‌లో 3 BHK తూర్పుఫేస్ (1940 S.Ft) ఫ్లాట్స్ 1st & 2nd ఫ్లోర్స్‌లో కార్‌పార్కింగ్‌తో అమ్మకంనకు కలవు. రేటు 75 లక్షలు. సంప్ర. ✆ 93915 26540

■ యనమలకుదురు, శివాలయం దగ్గర, మండపం సెంటర్ 3 BHK CRDA అప్రూవల్ Total ఏరియా 1560 ఫుల్ ఫర్నిచర్ విత్ కార్ పార్కింగ్ ✆ 96663 81666 లిఫ్ట్ సౌకర్యం కలదు.

■ 3 BHK Flats at 3 Roads Merging Poing, For Sale at Madhurawada, Visakhapatnam. East & West Facing, Ready to Occupy. Ph : 81213 89579

■ VJA సిటీ : రామవరప్పాడు ఫ్లైఓవర్ అప్రూవ్డ్ లే అవుట్ LP No : 7/2023 గేటెడ్ కమ్యూనిటీలో 60/40 B.T.రోడ్, చిల్డ్రన్‌పార్క్, UG డ్రైనేజ్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్ : పంక్షన్‌హాల్, ID గేమ్స్, విల్లాస్ - లిఫ్ట్ సౌకర్యం & ఓపెన్ ప్లాట్స్ కలవు. బ్యాంక్‌లోన్ చ॥గ॥ 20,000/- వచ్చును. ఫోన్ : 77993 36777

■ 1 BHK, US-20 Sq.yards, 483 Sq.ft Donna Villa Apartment Flat No.B-1, Siddartha Nagar, Vijayawada-10. Near Modern Super Market. Ph : 98660 70509, 93929 98591

■ "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003.

■ మల్లంపేట్ గ్రా॥ దుండిగల్ మం॥ మేడ్చల్ - మల్కాజ్‌గిరి జి॥ 2380 చ.అ. విస్తీర్ణం, 66.62 చ.గ. అవిభాజ్య అనిర్దేశ్య స్థల వాటాతో 3 BHK ఫ్లాట్ - ప్రభుత్వ రంగ బ్యాంక్ ద్వారా వేలం. సం. Ph: 9246273514 & 9440201771

■ విజయవాడ, కానూరు బందర్ రోడ్డుకు అతి సమీపంలో, మన కళ్యాణ మండపం దగ్గర, ప్రీమియం 3 BHK (2400 Sft) ఫ్లాట్స్ అమ్మకం. ఫుల్లీ వెంటిలేషన్. 1 ఫ్లాట్ / ఫ్లోర్, కనెక్టింగ్ 80 ఫీట్ మహదేవపురం రోడ్డు. ఫోన్ : 72072 60856

■ 2 BHK, 3 BHK అపార్టుమెంట్లు అందుబాటు ధరలో అమ్మకం. విజయవాడ, మంగళగిరి NRI హాస్పిటల్ వెనుక గేటెడ్ క్రిస్టల్ గార్డెన్స్‌నందు కొనదలచిన వారు కాల్ చేయండి. ఫోన్: 98480 82879

HOUSE FOR SALE

■ వించిపేట 1 టౌన్, రాంగోపాల్ సత్రం కు ప్రక్కన 55 చ.గ., పడమర శూల గల 2 ఫ్లోర్ లు గల ఇల్లు అమ్మకము నకు కలదు. సంప్రదించండి 98039 58999

■ విజయవాడ సిటీ, ముత్యాలంపాడు శ్రీనగర్ కాలనీ ఏరియా టీచర్స్ కాలనీ 3వ లైను G+1+1+ పెంట్‌హౌస్ RCC బిల్డింగ్ 240 చ॥గ॥ తూర్పు 33 అ॥ రోడ్డు. చ॥గ॥ రూ. 80,000/- ✆ 84668 99499, 95576 24726

LAND FOR SALE

■ విశాఖలో పరవాడ దీపాంజలి నగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 20 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983

■ బాపట్ల జిల్లా, కొరిశపాడు (మం), దైవాలరావూరు గ్రామంలో గల 19 ఎకరాల వ్యవసాయ భూమి (Agri-Land) అమ్మబడును. సం॥ ✆ 99891 57441, 99088 62323

PLOT FOR SALE

■ విజయవాడ, న్యూ R.R.పేట అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్ ఎదురు 30 అడుగుల రోడ్డు, తూర్పు ఫేస్. 120 చ. గజాల స్థలము G+2 ప్లాన్ సహా అమ్మబడును 9393097107

■ కంచికచర్లకు అతి దగ్గరలో ఒకప్పుడు 100 గజాల ప్లాటు 6 లక్షలు కలది ఇప్పుడు కేవలం 2,49,999/- మాత్రమే. కేవలం 5 ప్లాట్లు మాత్రమే కలవు. ✆ 72073 17577.

■ పోరంకి-నిడమానూరు రోడ్డులో 1000, 500, 200Sq ఫ్లాట్స్, కామినేని హాస్పిటల్ ఎదురు 177, 280 Sq ప్లాట్స్ గంగూరు 300, రొడవరం 288 Sq ప్లాటులు అమ్మకం ✆ 92907 63488

■ విజయవాడ సిటీ ఆనుకొని 1టౌన్ అంబాపురం 100 అ॥లు పైపులరోడ్డు వెస్ట్ బైపాస్ మధ్య APCRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ 70% లోన్‌తో కలవు ✆ 94923 85444

■ VJA గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి 1 KM లో HCL మేధా టవర్స్‌కి అతి సమీపంలో AP CRDA గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ 70%లోన్‌తో కలవు ✆ 94914 75797

■ విజయవాడ, గుణదల, బుడమేరు కట్ట, దేవినగర్ రోడ్, నూజివీడు హైవే రోడ్డులో రామవరప్పాడు రైల్వే స్టేషన్‌కు దగ్గరగా అన్ని వసతులు కలిగిన 316 చ.అ. స్థలం అమ్మకము. రేటు చ.అ. 32,000/- నో బ్రోకర్స్. ✆ 80506 99781, 91644 58824

■ గొల్లపూడి 1 సెంటర్, హైవేకి దగ్గరలో 260 చ॥గ॥ ఖాళీస్థలము ఇండ్లు, అపార్ట్‌మెంట్స్ మధ్య అఫీషియల్ క్లాస్ ఏరియాలో క్లియర్ టైటిల్స్‌తో అమ్మకం ✆ 94924 33953

■ విజయవాడ నగరానికి అతి చేరువలో 50 ఎకరాల అతి పెద్ద CRDA గేటెడ్ కమ్యూనిటీ నందు ఓపెన్ ప్లాట్లు, హౌసులు & విల్లాలు కలవు. Ph: 99668 62058

■ 22 సెంట్లు 6.50 లక్షలకే (దసరా ఆఫర్) ప్రకాశంజిల్లా, ముండ్లమూరు దగ్గరలో 4 నం.గల ఎర్రచందనం మొక్కలతో పూర్తి డెవలప్‌మెంట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర॥ ✆ 79010 92222.

■ విజయవాడ రామవరప్పాడు రింగ్ దగ్గరలో, కంకిపాడులో అద్భుతమైన అప్రూవ్డ్ ప్రాజెక్ట్‌లలో విల్లాలు & విల్లా ప్లాట్ల కొరకు సంప్ర : 92939 51718

■ పామర్రు, రెసిడెన్షియల్ ఏరియా నందు 4.75 సెంట్లు పడమర ఫేస్ స్థలము మరియు 3.0 సెంట్లు తూర్పు ఫేస్ స్థలము అమ్మబడును. Ph: 9000392882

■ ఇంద్రివనం @ అద్దంకి. దసరా Spl ఆఫర్ రిజిస్ట్రేషన్ చార్జెస్ ఫ్రీ. 22 సెంట్స్ ఆవకాడ వ్యవసాయ భూమి 90 మొక్కలతో డ్రిప్ ఇరిగేషన్ సదుపాయంతో ధర కేవలం రూ. 7 లక్షలు మాత్రమే. ఫోన్ : 99512 74266

■ హైదరాబాద్ నుండి వరంగల్, విజయవాడ, బెంగళూరు, కరీంనగర్ హైవే ఫేసింగ్ అప్రూవ్డ్ లేఔట్‌లో ఓపెన్ ప్లాట్స్ కలవు @bank లోన్. Ph: 9704449977

FOR SALE

■ విజయవాడ, రామవరప్పాడులో 40 లక్షలకే 18000/- అద్దెవచ్చే బిల్డింగ్ తూర్పు ఫేస్ G+2 ఒక షాపు అన్ని కలిపి అమ్మకం. లోన్ సౌకర్యం కలదు ✆ 96429 13333

TO-LET

■ విజయవాడ, ఏలూరు రోడ్డు, మారుతీనగర్, రవీంద్ర భారతి స్కూల్ దగ్గర, వైభవ్ అపార్ట్‌మెంట్‌లో 3 BHK 3వ అంతస్తు, లిఫ్ట్, కారు పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 99660 39422

■ ఆహ్లాదకరమైన గాలి, వెలుతురు అన్ని సదుపాయాలతో కూడిన ఇండివిడ్యువల్ బిల్డింగ్, కార్ పార్కింగ్‌తో, పామర్రు, RTC బస్టాండ్ వెనుకవైపు అద్దెకు కలదు ✆ 92488 69510

■ తిరువూరు మెయిన్ రోడ్‌లో 18x20 షాప్ షట్టర్ మరియు మండల ఆఫీస్ రోడ్‌లో 2 BHK హౌస్ అద్దెకు కలవు. సంప్ర. సెల్ : 98853 01326, 94908 33306.

TO-LET COMMERCIAL

■ విజయవాడ, కేదారేశ్వరపేట, 8వలైను లో షుమారు 200 చ.గ.లలోని రేకుల షెడ్డు వంటశాలలకు / గోడౌన్‌లకు అద్దెకు కలదు ✆ 93921 64499

■ విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, సున్న మెయిన్ రోడ్డు, బ్రహ్మం గారి గుడి దగ్గరలో బిలక్‌రోడ్డులో 3rd బిల్డింగ్ గ్రౌండ్‌ఫ్లోర్ 1000 S.ft గోడౌన్స్, ఆఫీసులకు అద్దెకు: 9246472127/ 9705460588

■ 15'x22' అడుగుల కొట్టు (షాపు)/ గోడౌన్/ ఆఫీస్ కొరకు మొదటి అంతస్తులో కలదు. S.V.S. Complex, పాట్టి స్వామి వీధి, బీసెంట్, విజయవాడ, సెం. 9959711549

SERVICES

BUSINESS OFFER

■ Swastika Services Pvt. Ltd. కంపెనీలో పనిచేయుటకు Male/Female ఏజెంట్స్ కావలెను. Qul:10th Class, మంచి జీతం+Incentives. సంప్ర 8267820117

■ ముంబైలో ఆంధ్ర భోజనం & దోస స్టాల్ లో కుక్స్, హెల్పర్స్ కావలెను. అద్దెకు కూడ ఇవ్వబడును. సంప్ర : 8639080339.

CONSULTANCY

■ రామకృష్ణ గ్రూప్, (Man Power Supply Company) VJA-HYD. టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్‌లీడర్స్, అడ్మిన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హౌస్‌కీపింగ్, HR మేనేజర్స్ సప్లయ్ చేయబడును.✆ 92814 52830, 92814 52840

FOR SALE

■ Black Granite Quarry (Hill Deposit) For sale. Outright Sale of Black Granite Quarry with Machinery (Patta Land 17 Acares) Monument Quality Approved for Export with Licence. Near to Khammam, Telengana State ✆ +91-7416444676, +91-7207326037

చేపల చెరువు అమ్మకం

■ ప్రస్తుత ఏలూరు జిల్లా, మండవల్లి మండలంలో 3 ఎకరాల చేపల చెరువు అమ్మకానికి కలదు. సీరియస్ కొనుగోలుదార్లు వెంటనే సంప్రదించండి ✆ 98854 52125

WANTED

■ విజయవాడ డబ్బావాలకు లోకల్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులైన 2 వీలర్ కల్గిన పార్ట్‌టైం డెలివరీ బాయ్స్ కావలెను. ✆ 99487 08094, 78936 40640.

■ విజయవాడ DV మేనర్ రోడ్‌లో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు మేనేజర్స్ వెయిటర్స్ మరియు క్లీనింగ్ స్టాఫ్ కావలెను M/F, Age18-30. ✆ 86864 61508

■ ఐశ్వర్యాంబికా రియల్ ఎస్టేట్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన కారు డ్రైవర్ కావలెను. రియల్ ఎస్టేట్ రంగంలో అనుభవం ఉన్న మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్ర ✆ 99855 25599

■ 1 గ్రామ్ జ్యూయలరీ షాపులో పనిచేయుటకు చురుకైన యువకులు కావలెను. వ : 18-25, Q:10th పాస్, శాలరీ : 15,000/- ఆసక్తిగలవారు బయోడేటాతో సంప్ర : సాయిశ్రీనివాస పెరల్స్, 89, స్వర్ణలోక్ కాంప్లెక్స్, విజయవాడ-2 ✆ 93 93 77 99 99

■ Wanted Teacher an English Medium High School at Pamarru, Krishna Dist. Needs Teachers to Teach Telugu, English & Social for Higher Classes ✆ 99487 54447

■ Jio ఫైబర్‌లో పనిచెయ్యడానికి కేబుల్ రంగంలో అనుభవం ఉన్నవారు కావలెను. భార్య మరియు భర్త ఇద్దరికీ ఉద్యోగం ఇవ్వబడును ✆ 90101 42414

■ పామర్రు ప్రాంతంలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ & గార్డ్స్ కావలెను. Q : 10th, 8 గం॥ డ్యూటీ. సంప్ర : ✆ 99485 50868

■ రామకృష్ణ గ్రూప్, (Man Power Supply Company) VJA-HYD. టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్‌లీడర్స్, అడ్మిన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హౌస్‌కీపింగ్, HR మేనేజర్స్ కావలెను. ✆ 92814 52836, 92814 52837

■ రామకృష్ణ హోంకేర్ సర్వీస్: VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులసేవకు వంట/ఇంటిపని, డేకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 8639756217, 8639756214

■ VJA వన్‌టౌన్, ఎలక్ట్రికల్ కంపెనీలో మార్కెటింగ్ executives, MS-Office, Tally తెలిసిన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Qlf. any డిగ్రీ, అనుభవాన్ని బట్టి జీతము కలదు ✆ 94903 89090

WANTED

గన్నవరం దగ్గర ప్రముఖ AERO SPACE కంపెనీలో పనిచేయుటకు Turners-5 Persons / Lathe Operators - 5 Persons / Rubber Lining Technicians - 5 Persons. అనుభవం కలిగిన వారు / కొత్తవారు కావలెను. మీ వివరాలను ఈ క్రింది e-mail కి పంపించగలరు.
email : trinadh@rameshaaerospace.in
Whatsapp No. : 8143594996

■ Need Accounts Manager Male Candidates only. Cont : P. Subbaraj & Co. Kondapalli. ✆ 73863 98049

■ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఇంటర్ చదివినా చాలు ఆకర్షణీయమైన జీతం. ✆ 93470 98897

■ ప్రముఖుల ఇళ్ల వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం: 14-20K, వసతి + భోజనం, VJA. ✆ 91608 35559, 78158 35561

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244

■ Marketing executives with Dealership exp. Min. Q. Inter, & Operators Freshers / Exp. in Plastic Industry Q. ITI or Diploma. & Office Assistant ✆ 63004 57695

■ విజయవాడలోని ప్రముఖ గార్మెంట్స్ సంస్థకు సేల్స్ పర్సన్స్, Male / Female అభ్యర్థులు, ఆఫీస్ బోయిస్ మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. మంచి జీతం ✆ 90322 33933

■ మ్యారేజ్ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి గల F ఇన్‌చార్జ్ కావలెను. జీ: 20,000/-, F రిసెప్షనిస్ట్, జీ : 15,000/- కావలెను. Q: డిగ్రీ, అశోక్‌నగర్, VJA-7 ✆ 8790 599 799

■ సెక్యూరిటీ గార్డులు 45 సం.లోపు వారు కావలెను. 12 గం. డ్యూటీ, జీతం: 15,000/- & సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. 12 గం డ్యూటీ, జీతం: 20,000/- ✆ 8639388373.

■ Wanted Male / Female Accountant in 1 Town, Vijayawada with one year Experience in Tally Accounts & GST Returns ✆ 9502977686

■ ప్రముఖ సంస్థనందు P/F టైమ్ పనిచేస్తూ నెలకు 50 వేలు ఆపైన సంపాదించే సువర్ణ అవకాశం. వ : 30 సం॥లు ఆపైన, రిటైర్డ్ VRS, గృహిణులు, రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ అవకాశం. ✆ 91210 11579, 83746 15666

■ Urgent Requirement : Asst. Branch Manager's-3 (Male), CRM-2 (Female) - MS Office must, Q : Degree, Sal : 8K to 10K + Invcentives, Job Location : Machilipatnam, Note : ABM's must have Bike. ✆ 92467 60655

■ Careerwalk వారిచే ఉచిత విద్య ఉపాధి Typing, MS-Office, Tally, Hardware & Networking, CCNA, Timings : 9 am to 12 pm ✆ 93986 19360, 0866-7968578

■ విజయవాడలో ప్రముఖ చెప్పుల తయారీ కంపెనీ ప్రొడక్ట్స్‌కు ఏ.పి.లో డిస్ట్రిబ్యూటర్లు మరియు రిప్రజెంటేటివ్స్ కావలెను. ✆ 939 89 88 299

■ అన్‌లోడర్స్ హెల్పర్స్ కావలెను. 8 గం॥ డ్యూటీ. వ: 20-40 yrs మంచి జీతం+బోనస్+ఇన్సెంటివ్స్+ ESI & PF కలవు. ✆ 9100028528, 7396128206

■ SL హోం కేర్ సైజాగ్ & Hyd ఇండ్లలో ముసలి వాళ్ళను,మంచాన ఉన్నరోగుల దగ్గర 24 గం. ఉండి పనిచేయుటకు నర్సులు, కేర్‌టేకర్లు (స్త్రీ/పు) కావలెను. ఫ్రీ భోజనం+వసతి+జీతం. 8125817240.

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926.

■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం . 040 - 41892545

■ తెనాలిలో గల ప్రముఖ జ్యూయలరీ షాపు నందు పనిచేయుటకు సేల్స్ MEN & WOMEN కావలెను. జీతం 12వేలు+ బెనిఫిట్స్ వయస్సు 21 To 35, గ్రాడ్యుయేట్స్ కావలెను. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. ✆ 8712692654.

■ మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రమ్ హోం కూడా ఉంది. 70132 16662

■ ప్రముఖ సంస్థలో మరియు బ్యాంకులో Software కంపెనీలో వర్క్ చేయుటకు డిగ్రీ B.Tech, M.Tech, MBA, MCA అభ్యర్థులు కావలెను. జీతం: 25000/- ✆ 63007 43532

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 18,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. Ph: 9966568882/ 9963489681

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9848571888 / 9640400073

■ ముంబైలో ఆంధ్ర భోజనం & దోస స్టాల్ లో కుక్స్, హెల్పర్స్ కావలెను. అద్దెకు కూడ ఇవ్వబడును. సంప్ర : 8639080339.

■ కస్టమర్లు కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ.15000-40000/-, ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ : 7995385899

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం ఇవ్వాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటికి ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంకు అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేసేముందు పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.